# కాంగ్రెస్‌కు బిగ్ షాక్

- గులాబీ గూటికి పాల్వాయి స్రవంతి
- మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేత



హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులతో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పాల్వాయి స్రవంతీరెడ్డి

చండూరు, నవంబర్ 13 : మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. దివంగత ఎంపీ పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి కూతురు, కాంగ్రెస్ నాయకురాలు పాల్వాయి స్రవంతీరెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఆమె పార్టీలో చేరారు. స్రవంతికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో ఆమె కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశించారు. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం ఆమెను కాదని బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి టికెట్ కేటాయించింది. దాంతో పాల్వాయి స్రవంతి మునుగోడు అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌లో చేరారు. దాంతో మునుగోడు కాంగ్రెస్‌లో అలజడి మొదలైంది. కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులంతా ఆమె బాటలోనే పయనించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. మరి కొద్ది రోజుల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులంతా బీఆర్ఎస్‌లో చేరడం ఖాయంగా కనిపిస్తున్నది. కేవలం కోమటిరెడ్డి అనుచరులు మాత్రమే కాంగ్రెస్‌లో ఉండే అవకాశం ఉంది.

### ఒంటెద్దు పోకడలే కారణం..

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మొదటి నుంచి ఒంటెద్దు పోకడలతో వ్యవహరిస్తుండడంతో కాంగ్రెస్ క్యాడర్ ఆయనపై గుర్రుగా ఉన్నట్లు సమాచారం. గతేడాది తన స్వలాభం కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. మళ్లీ ఇప్పుడు ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారని ఆ పార్టీ నాయకులే చెబుతున్నారు. ఆయన పార్టీలో ఉంటే పార్టీ నాయకులను కాదని, కేవలం తన వెంట ఉన్న వారికే ప్రాధాన్యం ఇస్తారని, వారే పార్టీలో ఆధిపత్యం చెలాయిస్తారని, కనీసం కార్యకర్తలను కలిసే అవకాశం కూడా ఇవ్వడం లేదని పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### స్రవంతి వెంటే కాంగ్రెస్ క్యాడర్

దివంగత ఎంపీ పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. ఆయన అనుచరులు చాలా మంది మునుగోడు నియోజకవర్గంలో ఉన్నారు. అలాంటి నేత వారసురాలిగా పాల్వాయి స్రవంతీరెడ్డి కూడా మునుగోడు నియోజకవర్గంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 2014లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి రెండో స్థానంలో నిలిచారు. ఆమె బీఆర్ఎస్‌లో చేరడంతో క్యాడర్ కూడా ఆమె వెంటే పయనించేందుకు సిద్ధమవుతున్నారు. ఆదివారం కొద్దిమంది బీఆర్ఎస్‌లో చేరగా.. మిగతా వారు త్వరలోనే చేరే అవకాశం ఉంది. ఆమె వెంట బీఆర్ఎస్‌లో చేరిన వారిలో కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్, కోఆప్షన్ సభ్యుడు రావిరాల నగేశ్, మాజీ ఎంపీటీసీ నెర్లకంటి రవికుమార్‌సాగర్, నాయకులు పన్నాల శ్యామ్, చొప్పరి రవితేజ, బిజ్జాల ప్రవీణ్, శ్రీహరిచారి, తాళ్ల రమేశ్, తార శ్యామ్, పాల్వాయి వెంకట్‌రెడ్డితో పాటు 100 మంది కార్యకర్తలు ఉన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన చండూరు పట్టణ బీజేపీ నాయకులు

చండూరు : పట్టణానికి చెందిన పలువురు బీజేపీ ముఖ్య నాయకులు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీజేపీ అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి వైఖరి నచ్చకనే తాము బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. మునుగోడు అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ప్రజలంతా నమ్ముతున్నారని, అభివృద్ధిలో తాము భాగస్వాములయ్యేందుకే కూసుకుంట్ల ఆధ్వర్యంలో పని చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో కౌన్సిలర్ గుంటి వెంకటేశం, బీజేపీ జిల్లా నాయకుడు కొత్త పాటి సతీష్, పట్టణ అధ్యక్షుడు అన్నెపర్తి యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏనుగు వెంకట్‌రెడ్డి, పట్టణ కోశాధికారి కొత్త అంజిబాబు, కార్యదర్శి రాపోలు జగదీశ్వర్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రాపోలు వెంకటేశం, ప్రధాన కార్యదర్శి ఇడికోజు నాగరాజు, బూత్ అధ్యక్షుడు రావిరాల భార్గవ్, ఎస్సీ మోర్చా నాయకుడు బుషిపాక నగేష్‌తో పాటు పలువురు కార్యకర్తలు ఉన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, కౌన్సిలర్ అన్నపర్తి శేఖర్ పాల్గొన్నారు.

### మర్రిగూడకు చెందిన పలువురి చేరిక

మర్రిగూడ : మండలంలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో మర్రిగూడకు చెందిన డీసీసీ ఉపాధ్యక్షుడు పానుగోటి విజయరామారావు, మండడి అల్వాల్ రెడ్డి, కాంగ్రెస్, బీజేపీ యూత్ నాయకులు మల్గిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, దొడ్డి మహేశ్, తుప్పరి రఘు, యాదయ్య, రామస్వామి, బూరెల రవి, మామిడి సాయికుమార్, పందుల నగేశ్, ఇరుగంటి అభిలాశ్ ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ ఊరిపక్క సరితా నగేశ్, మాజీ సర్పంచ్ చెర్కు లింగంగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చూసే బీఆర్ఎస్‌లో చేరికలు



గూలబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, నవంబర్13 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో జరుగుతున్న అభివృద్ధిని చూసే వివిధ పార్టీల వారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని శేరిగూడెం, పుట్టపాక, వావిళ్లపల్లి గ్రామాలకు చెందిన సీపీఐ, బీజేపీకి చెందిన 20 కుటుంబాలు సోమవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడు ఆడెపు పరదేసి, సర్పంచ్ దోనూరి జైపాల్‌రెడ్డి, జక్కర్తి పాపయ్య, సామల భాస్కర్, ఎంపీటీసీలు ఈసం యాదయ్య, దోటి జంగయ్య, చండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నె ఇంద్రసేనారెడ్డి, నాయకులు కూసుకుంట్ల సత్తిరెడ్డి, ఆడెపు సురేశ్, వనం స్వామి, జింకల రఘు, సత్తయ్య, సైదులు, శ్రవణ్ పాల్గొన్నారు.

## చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

చౌటుప్పల్, నవంబర్13 : దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని చౌటుప్పల్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి రూ.5.50 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, బైక్ స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ఎస్.దేవేందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మోత్కూర్ మండలకేంద్రంలోని పోతాయిగడ్డ కాలనీకి చెందిన సిరిగిరి సాయిబాబా అలియాస్ సాయికుమార్ గ్యాస్ రిపేర్ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. సంపాదన సరిపోక పోవడంతో ఈజీ మనీ కోసం దొంగతనాలు మొదలు పెట్టాడు. తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేసుకొని చోరీలకు పాల్పడేవాడు. గతంలో అతడిపై పలు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. తాను చోరీ చేసిన బంగారు ఆభరణాలను విక్రయించేందుకు బైక్‌పై వెళ్తుండగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ క్రాస్ రోడ్డు వద్ద పోలీసులకు పట్టుబడ్డారు. అతడిని విచారించగా నేరం ఒప్పుకున్నట్లు చెప్పారు. సాయికుమార్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

## మైనార్టీ నాయకుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



బడేసాబ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

చౌటుప్పల్, నవంబర్13 : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రాంనగర్‌కు చెందిన ఎస్‌కే బడేసాబ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. పిల్లల చదువులకు పూర్తి సహకారం అందిస్తానన్నారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ సుల్తాన్ రాజు, గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేశ్‌గౌడ్, నాయకులు తాడూరి పరమేశ్, చెవ్వగోని వెంకటేశ్‌గౌడ్, మహేశ్ గౌడ్, తొర్పునూరి మల్లేశ్ గౌడ్ పాల్గొన్నారు.

## ప్రజల కోసం పనిచేసే నాయకుడిని గెలిపించాలి



వడ్డేపల్లిలో ఎమ్మెల్యే కూసుకుంట్లకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నాంపల్లి, నవంబర్ 13 : ప్రజల సంక్షేమం కోసం నిత్యం పని చేసే ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని మరో మారు భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకుడు బుషిపాక నాగేశ్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గత ఎన్నికల సందర్భంలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన ప్రతి పథకాన్ని అమలు చేశారన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి వంటి పథకాలు అమలు చేశారని, ప్రస్తుతం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను కూడా వందశాతం అమలు చేయనున్నట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని మునుగోడు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీశైలం, నాయకులు చాపల యాదయ్య బి. వెంకటేశ్, నాగరాజు, కొత్తగొల్ల రాజయ్య, కాటిక కుమార్, జగన్ పాల్గొన్నారు.

### అజిలాపురంలో ప్రచారం



ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మర్రిగూడ : మండలంలోని అజిలాపురంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డిని మరోమారు గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రామిడి వెంకటరమణారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పల్లె యాదగిరి, మాజీ సర్పంచ్ మెగావత్ లాలునాయక్ నాయకులు రామిడి సాయిరెడ్డి, అజిలాపురం పుల్లయ్య, రామిడి మహిపాల్‌రెడ్డి, వడ్త్యా పీరునాయక్, దుబ్బ రాములు, కాటిక సత్తయ్య, పందుల వెంకటయ్య, అల్వాల జంగయ్య, కలకొండ కృష్ణయ్య, వడ్లకొండ వెంకటయ్య, రమేశ్, తేజ, శంకర్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే చౌటుప్పల్ పట్టణం అభివృద్ధి



చౌటుప్పల్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వార్డు కౌన్సిలర్ బాబాషరిఫ్

చౌటుప్పల్, నవంబర్ 13 : బీఆర్ఎస్ గెలుపుతోనే చౌటుప్పల్ పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని వార్డు కౌన్సిలర్ బాబాషరీఫ్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని 20వ వార్డులో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కోట్ల రూపాయలతో పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించారన్నారు. కార్యక్రమంలో నాయకులు అబ్దుల్లా, చోటభాయ్, జమీల్, జానిభాయ్ పాల్గొన్నారు.